కర్తవ్యం

శ్రీ వి. వి. సూర్యనారాయణ

'ఏమండీ!'

'.....'

'...మిమ్మల్నే.'

పరధ్యానంగా వున్న గోపాలం తలెత్తి చూశాడు.

'అలా చూస్తారేమిటి? మిమ్మల్నే పిలుస్తుంటే.'

'అంత కొంప మునిగిపోయినట్లు అరవక పోతే, విషయమేదో విడమర్చి చెప్పరాదూ?'

'ఎన్ని సార్లని చెప్పనూ?' అని సాగదీసింది, కాంతమ్మ 'తొ మ్మిదయినా మీరు మార్చున్నచోటినుండి లేవరాయె. పున్నాం గాని పిల్లల్నేం చెయ్యమన్నావు?'

'నన్నడిగే దేముంది? నువ్వే ఆలోచించి ఏదో కొంకటి చేసెయ్యి.' మాతి విరుచుకుంటూ, చేతులు తిప్పుకుంటూ వెనక్కు తిరిగింది కాంతం.

చెల్లిపోతావెందుకూ. పోనీ అబ్బాయిని పంపించు. బియ్యం, కట్టెలూ యింట్లోపడే యించి మరీ బడికి వెళ్లి పోతాడు. నాకు పనుంది, పావుకారింటికి వెళ్లాలి' అని సమాధానం యిచ్చేడు, గోపాలం కాస్త గంభీరంగా కాస్త చిరుగ్గా.

'ఆ మాత్రం సలహా మీరు చెప్పలేరని కాదు. డబ్బు పారెయ్యండి, నా మొహాన' ఎగరేసుకు పోయాడు, యింటి ఖామందు. అదేం ఖర్మమో, డబ్బు లేనప్పుడే దాని అవసరం ఎక్కువకనిపిస్తూంటుంది. అయిదో తారీక్కి చేతులో దమ్మిడీ లేక పోతే, తక్కినవి రైలై అయిదు రోజులూ, ఏం తినాలి, ఎట్లా గడపాలి? తనలాంటి వాళ్ల బాధల్ని చూసే కొబోలు, ఎవరో అమాత్యశేఖరుడు గడ్డిలో చాలా విటమిను లున్నాయని కనిపెట్టి గడ్డి తినడం చేర్చు కోమని సలహా యిచ్చారు. ఆ సలహా యిచ్చిన మహానుభావుడు ఆ తినే దెలాగో స్వయంగా ప్రదర్శించి చూపినా బాగుండి పోను. తనూ, భార్యా, నలుగురు పిల్లలూ వున్న యింట్లో సెల పొడుగునా బియ్యం పాయ్యిమీదకూ, పాయ్యి క్రిందకూ కూడా ఏమీ లేవు అలా గోళ్లు గిలుకుంటూ కూర్చుంటే యేం తింటారి వేళకి? త్వరగా లేచి బియ్యం, కట్టె పుల్లలూ యింటికొచ్చే ఏర్పాటేదన్నా చెయ్యండి.

'ఏర్పాటేమిటి, యే ర్పాటు?... ఎప్పుడూ లేనిమాట? మనదేమన్నా తాసిల్దారుద్యోగమనుకుంటున్నావేంటి, ఏర్పాట్లు చెయ్యడానికీ, సప్లయిలు కావడానికీను. ఎవడికైనా సప్లయిలు మనం చెయ్యవలసిందేకాని మన కెవడు చేస్తాడో?

'ఆఁ! చేస్తారు, చేస్తారు. మన మొహానికి సప్లయిలు కూడాను. మీరు గోడకొట్టిన చేకు లాగా అలాగే కదలకుండా కూర్చుంటే యివాళ పాయ్యి మీద గిన్నెక్కనట్లే. మీరూ నేనూ బస్తుంటే

ఉర్వనిరోధం, హస్తప్రయోగం నివారణ; సుఖరోగాలు నివారణ; సెక్సులైఫ్ ఆఫ్ ఎ యోగి || గ్రంథాలకర్త డాక్టరు వాస్తవికానందస్వామి గారు ఉచితసలహాను యిస్తారు. జవాబుకు పోస్టుకవరు పంపుతూ వ్రాయండి: ది ఎగోట్ (ఆంధ్రా) హెల్తుఇన్‌స్టిట్యూట్, మద్రాసు10

అని పూర్తిగా గంభీరంగా సమాధానం వచ్చింది పెరట్లోకి వెళ్లిపోతూన్న భార్య దగ్గరనుండి.

భార్య డబ్బుమాట జ్ఞాపకం చేసేసరికి గోపాలానికి పచ్చి వెలక్కాయ గొంతులో యిరుక్కున్నట్లయింది. ప్రస్తుతావసరానికి అధమం అయిదు రూపాలయినా కావాలి. ఇప్పుడతని దగ్గర అయిదు రూపాయలు కావు గదా అయిదు దమ్మిడీలయినా లేవు. సరుకులు కావాలంటే ఎలా వస్తాయి? ఇప్పటికే కిరాణా దుకాణం మీదా, కట్టెల ఆడితిలోనూ తన తలకు మించిన అప్పులు పెరిగి కూర్చున్నాయి. వాళ్లే ధర్మమూ అని కేవలం బియ్యం పాపులో యింకా ఆరువు యివ్వడం లేదు. ఇచ్చే మాటయితే అక్కడ్నా ఏభై రూపాయలకు తక్కువ గాకుండా అతని ఎకౌంటు పెరిగివుండేది. పావుకారు దగ్గర చేసిన చేబదుళ్లు మీద వడ్డీతో సహా పాతిక రూపాయలూ మినహాయించుకుని, అయిదు రూపాయలు మాత్రమే ఆ సెల జీతంక్రింద మిగుల్చుకెళ్లేవాడు, పావుకారు. ఇంటద్దె క్రింద ఆ అయిదు రూపాయల్నీ ఒకటో తారీఖుకే కావాలంటే నిజంగా కష్టమే. గడ్డిఅయితే ఏ బీడులోనో పడి కోసుకొని రావచ్చు, అందరికీ సరిపడ—ఏమో, అప్పుడు దానికీ గిరాకీ తగుల్తుందేమో!—గోపాలానికి మనసు స్వాధీనంలో లేక ఊహలు పెడదారి పడుతున్నాయి.

పెరట్లో స్నానం చేసి యింట్లోకి వస్తూన్న కాంతానికి గోపాలం యింకా బయలు దేరకుండా సావిట్లోనే కూర్చొని వుండడం కనిపించింది. ఆమె ఖరారీ గోపాలం దగ్గర కొచ్చింది, విసురుగా.

'నే నింతసేపట్నుంచీ పోరుతూవుంటే మీరింకా కదల్లేదూ? బాగానే వుంది, వరస. ఈవాళేం తినమంటారో చెప్పండి.' అంది ఉప్పెన వచ్చినట్లు.

'గడ్డి'

'అవునవును. మన ప్రయోజకత్వానికి గడ్డి కాకపోతే అన్నం తింటా మేమిటి? పెట కొరానికైనా ఓదరీ, దావూ వుండాలి.' కాంతం మొహం చిట్లించుకుంటూ లోపలి కెళ్లిపోయింది.

ఊహూ. ప్రపంచంలోంచి అప్పటికి పూర్తిగా తేరుకున్న గోపాలం తను ఏమరు

పాటుగా అన్న మాటలకి కాలుక కొరుక్కున్నాడు. చివాలున లేచి నిల్చున్నాడు. వంకెనున్న చింకిచొక్కా అతని వంటి మీది కెక్కింది. చొక్కాకున్న చిరుగులు కనబడకుండా ఈ త్తరీయం అభయహస్తం మోపింది. గోపాలం వీధిలోకి బయలుదేరాడు, శక్తి వీగిన వీరుడిలాగా.

కాంతమ్మ సంచి తీసుకొచ్చి భర్తచేతి కిస్తూ, 'చంటాడి కింకా జ్వరం తగ్గలేదు. వచ్చేటప్పుడా దార్నే డాక్టరుగారింటికి కూడా వెళ్లిరండి' అంది

'బు ?'

'ఏంచేస్తాం? పిల్లాడికి మందు వేయించకోడం మానకుంటా వేమిటి? ఎలాగో అలా చూడండి.'

'అలాగే.' అన్నాడు గోపాలం. చూడకపోతే ఎలాగా అనుకుని.

గోపాలం ఖాళీసంచి పుచ్చుకొని బయలుదేరేదే కాని, అది నింపుకుని రావడమెలాగో అతని ఆలోచన కందడంలేదు. అతని మస్తిష్కంలో మారుమూల జీవిత సమస్యలన్నీ చెలరేగి కదను త్రొక్కుతున్నాయి.

తన్ను తాను పోషించుకోలేక సతమతమవుతూంటే తనకో నలుగురు పిల్లలా? పిల్లలు కావాలని ఎలుగెత్తి గోలపెట్టే తన పావుకొగవంటి శ్రీమంతుల యింట్లో ముచ్చటకైనా ఒక పిల్ల పుట్టడేం? కాని, తనవంటి దమ్మిడీకి మూరని దరిద్రునికి యింటి నిండా పిల్లలే. ఏమిటో భగవంతుని వింత మనస్తత్వం?! పిల్లలు పుట్టకుండా వుండడాని కేదైనా ఉపాయం దొరుకుతే ఎంత బాగుండును. తన విషయం అలాగ వుంచినా, యీ సమస్య దేశం మొత్తం మీద వ్యాపించివుంది గనుక ఎవడో ఒకడు తెల్సుకుంటే పరిష్కారమయేది కాదు. గర్భనిరోధాన్ని ప్రజలచేత అమలులో పెట్టించగలిగే, వేళ సమ్మతించి అంగుకు గట్టిగా ప్రయత్నించేపే మార్పు ప్రభుత్వంలో రావాలి అంతవరకూ హిందూదేశంలో ప్రతియేటా ఒడవకుండా కన్నతల్లి కడుపూ దారిద్ర్యాలకు అంతు వుండదేమో! స్వరాజ్యం అంటూ ఒకటి వచ్చింది గనుక ఈ మార్పుకూడా ఎప్పుడో ఒకప్పుడు ఆసన్న మవుతుందని మనం ఆశించడానికి అవకాశముండి అంతవరకూ దిన దినమూ పెరిగే జనాభాకు ఆకలి చల్లార్చడం కష్టం.

మనసులో మెదల్తున్న ఆలోచనలింకా ఒకదరికి చేరకుండానే గోపాలం కాకతిన్ని పావుకోరింటిదరికి చేర్చి నిలబెట్టేసి అప్పుడే స్నానం చేసి, రెండో సారి ఫలాహారం తీసుకుని జమాఖర్చుల పుస్తకంతో యిటొచ్చేటి ప్రక్కన మూర్చున్నాడు, పావుకోరు. పావుకోరు అటు తిరిగి కూర్చోడంవల్ల ద్వార బంధానికి ఆనుకుని నిల్చున్న గోపాలం అతనికి కనబడలేదు. చెవప్పక్క తిరుగుతాడేమో, నమస్కారబాణం ప్రయోగించి, తరువాత తనొచ్చిన పని వెల్లడిచేద్దామని కాసుకూర్చున్నాడు, గోపాలం కాని పావుకోరు జమాఖర్చులు సరిపెట్టుకోవడంలో పడి అరగంటయినా చెవప్పక్క తిరగలేదు ఇంక లాభం లేదనుకున్న గోపాలం కాళ్లు ధట్టించి, నిటారుగా నిలబడి, గొంతు సవిరించుకొని, చేతులు జోడించి, 'నమస్కారం, బాబుగారూ!' అన్నాడు.

పావుకోరు గిరుక్కున చెవప్పక్క తిరిగి, 'ఏం పంతులూ యిలా వచ్చేవ్! ఇంకా దుకాణానికి పోలేదూ?' అన్నాడు.

'చిత్తం, చిత్తం. అదాశే ఇలా వచ్చేవండి, కొస్త పనుంది.'

కూర్చోమన్నట్లు పొంజ్ఞ చేశాడు, పావుకోరు.

'పరవాలేదండి.' అంటూనే చతికిల పడ్డాడు, గోపాలం. 'ఈనెల జీతం క్రింద యిచ్చిన అయిగురూపాయలూ యింటబ్బాశే పడిపోయాయండి. .. ' తన గోడు పూర్తిగా చెప్పకుండగు పరిమించాడు, గోపాలం.



'చాకీ పాతికరూపాయలూ పోను, నీకు రావలసింది అయిదే కాదయ్యా, పంతులూ!'

'అబ్బే, ఎంతమాట! నాకు రావలసిందంతే నండి. ఆ డబ్బు అప్పుడే అయిపోయిందండి. ప్రస్తుతం యింట్లోకి బియ్యం లేవు, కట్టెపుల్లలులేవు. పైగా మూడంటాడికి వళ్లు తెలియకుండా జ్వరం వస్తూందండీ. చేతులో ఎరని దేమీ గాని లేదు.....'

'అయితే ఏం చేస్తానంటావు పంతులూ, డాక్టరుగారికి చూపించలేకపోయావా, కుర్రాణ్ణి.'

'అదేమనవి చేసుకుంటున్నానండీ. ఏదో నా పేర ఖర్చురాసి.....'

'లాభం లేదయ్యా, నువ్వు తీర్చలేవు. తరువాత నిన్నని దేం లాభం చెప్పు?'

'మీకే అట్లా అంటే నేనేం చెయ్యగలనండీ. ఏదో మీ దగ్గర చాకిరీ చేసుకుపైనా అప్పు తీర్చుకుంటాను కాని మానేస్తానా? పెద్దమనుషులతో వ్యవహారమని నాకు తెలియదూ? జ్వరంలో వున్న మా చంటాడి మొహం చూసన్నా యిప్పించాలి.'

పాపకారు పిల్లల్లేని వాడైనా, అతనికి పిల్లలంటే అభిమానం ఎక్కువ. పిల్లవాడికి జ్వరం వస్తూందని విన్నాకడబ్బు యివ్వనని అనలేకపోయాడు. 'సరేలేవయ్యా! ఖర్చు రాసుకుని సంతకం పెట్టి యీ పదిరూపాయలూ తీసుకెళ్లు.' అని పదిరూపాయల కాగితాన్ని గోపాలం ముందు విసిరేశాడు, పాపకారు.

యజమాని ఆనాడింత సులువుగా లొంగి నందుకు లోలోపల సంతోషిస్తూ, డబ్బును జాగ్రత్తగా జేబులో పెట్టి, మళ్లా నమస్కారం చేసి యజమాని కలవు తీసికొని మళ్లా గుమ్మం దాటేడు, గోపాలం.

గోపాలం కావలసిన సరుకులు తీసికొని డాక్టరుకు మూట చెప్పి యింటి కెళ్లేసరికి పన్నెండయింది. గుమ్మంలో కాలు పెట్టేడో లేదో, నాన్నా, నాన్నా! జీతం కట్టలేదని బళ్లో నా పేరు తీసేశారు.' అన్నాడు గోపాలం పెద్ద కొడుకు చిక్కమొహం వేసుకొని ఎదురుగా వచ్చి. ఆ ప్రక్కనే వున్న కూతురు ఎదురుగా వచ్చి అడిగింది, నాకు పరికిణీలు కుట్టించాలి నాన్నా. చూశావా ఎలా చిరిగిపోయిందో గట్టిగా ఉన్న పరికిణీ ఒక్కటే నా లేదు నాన్నా!'

'పెరుగు మునిపికి డబ్బివ్వాలండీ. మీరు అలా వెళ్లగానే అదొచ్చి అడిగి జిల్లిపోయింది.' అని లోపల్నించే ఓ కేకేసింది, కాంతమ్మ.

ఈ హెచ్చరికలు గోపాలం గోజా వింటూన్నవే. ఈ నాడింతా వినిపించుకున్నాడో లేదో తెలియదు కాని, చేతులో సంచిని మూలగా పెట్టి కట్టెలు మోసుకొచ్చిన కూలీ చేతులో కూలి డబ్బులు పడేసి, విసుగ్గా మళ్లా వీధిలోకి వెళ్లిపోయాడు. దిన దిన గండం వెయ్యేళ్లాయుష్షుగా వుందతని జీవితయాత్ర. సంసారం అన్న తరువాత ప్రతిరోజూ ఏదో ఒక ఖర్చుంటూనే వుంటుంది. కాని ఏరోజుకారోజే తన జేబు ఖాళీగా వుంటూంది. సంసారసాగరాన్ని యీదడాని కతని కేమీ పాలు పోవడం లేదు. ఈ సమస్య అతనికి పదేళ్లనించీ ఉంటూన్నదే అయినా రోజులు గడుస్తున్నకొద్దీ విషమ రూపం దాల్చుతూన్నట్లు కనిపించింది. ఆలోచించినకొద్దీ మనసు పాడుచేసుకోవడం తప్ప ప్రయోజనకారియైన పనిని దేనినీ చేయలేకపోతున్నాడు.

మధ్యాన్నమంతా గుడికాణంలో కూర్చొని తన పని చేసుకుంటున్నాడే కాని అతని మనస్సు జీవిత సమస్యల్ని పరిష్కరించుకొనే మార్గాలకోసం అన్వేషిస్తూంది. సాయంత్రం అయిదయేసరికి పుస్తకాలు మూసేసి నీరసంగా లేచి నిల్చున్నాడు. మధ్యాహ్నం భోజనం లేకపోవడంచేత కడుపులో పకపకలాడుతూంది. ఇంటి వైపు బయలుదేరాడు. కాని అతనిలోని యేవో అజ్ఞాత శక్తులతన్ని వెనక్కు లాగడం మొదలుపెట్టేయి. ఇంటికి 'వెళ్లినవద్దనుండీ తనను ఎవరు పలకరించినా డబుర ప్రమేయంతోనే మాట్లాడుతారు. తనదగ్గర్ర లేదని తెలిసుండీ కూడా. అంచేత అప్పటికి గోపాలం యింటికి వెళ్లే ఉద్దేశాన్ని ఉపసంహరించుకున్నాడు, కడుపులో పకపక లాడుతూండడం వల్ల ఎదురుగా వున్న కాఫీ హోటల్లోకి వెళ్లి ప్రొద్దుటి పదిరూపాయల్లో మిగిలిన చిల్లర డబ్బుల్తో కాస్త కాఫీ కోట్లో పోసుకుని బయటపడ్డాడు. ఏదైనా కొన్నేళ్లు చదువుకుంటే మనశ్శాంతి కలుగుతుందేమోనని అక్కడినుండి లైబ్రరీకి బయలుదేరాడు. లైబ్రరీలో కూర్చొని చదవడానికి పేపరు తీశాడు. కాని మనస్థిమితం లేకపోవడంవల్ల చదవడానికీ మనసు తొడరడం లేదు. నిస్పృహగా ఏదో ఆలోచిస్తూ

శ్రీ అంబాళ్

ఆఫీసర్స్ నస్యము

1 తులము టిన్నులలో అన్ని హోట్లదొరుకును.

శ్రీ అంబాళ్ అండుకంపెనీ,

కపాలు పెట్టె నెం. 8. మదరాసు.

దిన పత్రికల్లో అక్కడక్కడ నాలుగేసి వాక్యాలు చదువుతున్నాను.

'గుంటూరులో ఒక స్త్రీకి ఒకే కాన్పుకు నలుగురు పిల్లలు పుట్టేరు. ఈ వింత చూడ్డానికి జనం తండోపతండాలుగా విరగబడుతున్నారు ...తల్లీ పిల్లలూ ఆరోగ్యంగానే వున్నారు.' —ఈవార్త చదివి 'ఛీ' అనుకున్నాడు గోపాలం. వెంటనే పేజీ త్రిప్పేశాడు. రెండో పేజీలో యింకో వార్త — 'నంద్యాలలో ఒక అసామి భార్య నూ నలుగురు పిల్లల్ని పోషించలేక ఒక కొడుకుని అమ్ముకున్నట్లు తెలుస్తోంది..' 'ముందెవరు కనమన్నాడు, యిప్పుడెవడమ్ముకోమన్నాడు? మొదటే జాగ్రత్తపడి కనకుండా వుంటే ఏం పోయిందో!' అనుకున్నాడు, గోపాలం వెంటనే తన విషయం జ్ఞాపకమొచ్చి, తను ఆ ఆసామికి ఏమాత్రం తీసిపోడన్న సంగతి అవగాహనైంది. దినపత్రికను విరక్తితో విసిరేశాడు.

గోపాలానికి దేశంలో ఏమూల చూసినా దరిద్రమూ దౌర్భాగ్యమూ ప్రత్యక్షమవుతున్నాయి దానికి తోడు మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు, దరిద్రునికే పుట్టెడు సంతానం! అతనికి హఠాత్తుగా ఒక ఆలోచన తట్టింది తను గర్భనిరోధాన్ని ఎందుకు అమలులోపెట్టకూడదూ? ఈ వుద్దేశమైతే బాగానే వుంది కాని, అడ్డమయిన మందులూవాడితే ఒకదానికొకటవుతుందేమోనన్న భయం వేసింది పోనీ ఆంగు కనుసైన పద్ధతుల్ని గురించి తెలుసుకున్నందువల్ల నష్టమేమీ లేదుకదా అనుకున్నాడు. వెంటనే లైబ్రరీ గుమాస్తాదగ్గర క్కెళ్లి గర్భనిరోధాన్ని గురించి ఒక పెద్ద డాక్టరు వ్రాసిన పుస్తకం తెచ్చుకొని మొన్ననాడు, చదవడానికి.

గోపాలం లైబ్రరీనుండి యింటికి వచ్చేసరికి రాత్రి తొమ్మిదయింది. అప్పటికి పిల్లలంతా భోంచేసి పడుకున్నారు. తనూ భోంచేసి మంచంమీద వెల్లకిలా పడుకున్నాని సాయంత్రం నుదివిన పుస్తకంలోని విషయాల్ని గురించి ఆలోచించడం మొదలు పెట్టేడు.

హిందూదేశంలో గూడు కట్టుకొని వున్న దారిద్ర్యమూ, దుఃఖమూ అనే సమస్యల్ని పరిష్కరించడానికి తినవంటి వ్యక్తులంతా సంతాననిరోధక మార్గాలు అవలంబించి తీరాలి. అయితే జనాభాసంఖ్యని తగ్గించడానికి ప్రయత్నించినంతమాత్రం చేత మనకి ఒరిగేదేమీ లేదు. ఎందుచేతనంటే మనకు కావలసినది సుఖజీవనాన్ని సాగించగలిగే ఆరోగ్యకరమయిన సంతానం. దేశంలో జనాభా అధికంగా తగ్గిపోయినా ప్రమాదమే! దేశాన్ని సుభిక్షంచేసి సర్వవిధాలా ప్రగతిమార్గాన పురోగమింప జేయగల్గేది ఆ దేశపౌరులే గనుక వాళ్ళ అవసరంకూడా దేశానికి ఎంతయినా వుంది దేశంలో ప్రతివ్యక్తీ తనకి ఎంతమంది పిల్లల్ని పోషించడానికి స్తోమతి వుంటుందో అంతసుమించి పిల్లల్ని కనకూడదు. అట్లాకాకుండా పడుకోమానికి లోబడి ముందు గతికొనకుండా సంతానాన్ని ఉత్పత్తిచేస్తే, పుట్టే పిల్లలకు బిచ్చమెత్తుకోనడం నేర్పవలసిన పరిస్థితులు ఏర్పడక మానవు ఈ విషయం ఎవడికో ఒకడు అనుకుంటే లాభంలేదు. ప్రతివ్యక్తీ ఎవరిమట్టుకు వారు సంతాననిరోధం యొక్క ప్రాముఖ్యతనూ, ఆవశ్యకతనూ గురించి అందుకనుగుణంగా నడుచుకొన్న పుడే యీ సమస్య మంచులా విడిపోయి దేశసౌభాగ్యానికి దారిచూపే మార్గాన్ని నిష్కంటకం చేస్తుంది —ఈ సమస్య దేశంలోని అందరికీ సంబంధించినదే అయినా, ఎంతమంది యీ సిద్ధాంతానికి సుముఖులుగా ఉండగలరో గోపాలానికి అంతు చిక్కలేదు.

గోపాలంయొక్క అంతరంగంలో అంతులేకుండా ఊదృవిస్తూన్న ఆలోచనా తరంగాలకు భార్యరాక అంతరాయం కలిగించింది.

కాంతం మంచినీళ్లచెంబు మంచం కింద పెట్టి, 'ఇంకా పేలుకునే వున్నావూ?' అంటూ తనూ మేను వాల్చింది.

ఎవరిమాట ఎలాగున్నా, తను మాత్రం సంతాననిరోధానికి ప్రయత్నించడానికే సంకల్పించుకున్నాడు, గోపాలం ఆ విషయం తనొక్కడే అనుకోనేకంటె భార్య చెవిని వెయ్యడం కూడా చాలా అవసరం. అంచేత అదే విషయాన్ని చెప్పడానికి భార్యవైపు తిరిగేడు

'ఇదుగో! ఆ ప్పుడే నిద్దేనా?' అన్నాడు, తను చెప్పబోయే ఉపోద్ఘాతానికి నాందీవాక్యంలాగా

చిత్రగ్రాం అడ్రసు Crossword

రు. 42,000

పోటీ నెం. 28

అన్నీ సరియైన 21 బహుమతులకు పంచిపెట్టబడును.

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి –

అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	2000/- లు
మొదటి రెండు వరసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	250 లు
మొదటి ఒకవరస సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	30 లు
ఏ ఒక వరసైనా సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	20 లు
మొదటి రెండు అంకెలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు	రు.	5 లు



ఇచ్చట చూపిన చదరంలో 8 నుండి 18 వరకు అంకెలు వాడినిలువుగాగాని, అడ్డముగాని, అయిమూలలుగాగాని ఎటు కూడినను మొత్తం 42 వచ్చునట్లు చేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 19-2-52. ఫలితము 1-3-52

ప్రవేశరుసుము ఒక ఎంట్రీ రు. 1/-;

గతపోటీ ఫలితం

మొత్తం 24

2	7	16	13
12	17	6	3
9	4	11	14
15	10	5	8

4 ఎంట్రీలు రు.3/-లు, 8 ఎంట్రీల ప్రతిసెట్టు రు. 5/-లు చొప్పున. పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మణిఆర్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఎంట్రీలు రిజిస్టరు కవరులో పంపితే మంచిది ఢిల్లీలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుకు సమానంగావున్న సొల్యూషనే పరిశోధనదిగా యెంచబడును. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. పై బహుమతి మొత్తము రు 42,000/లు మాకు చేరిన అంతా సరైన సొల్యూషనుల సంఖ్యను బట్టి మారును. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి బిళ్ళ అంటించిన కవరు పంపవలెను. ఆర్డరైజరు తీర్పు ఖాయముగాను న్యాయబద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి.

Redfort Trading Co., (43) Regd. Post Box 1337, Katraneel, DELHI.

'ఏం?' అంది కొంతం, యిటు తిరక్కుండానే.

'ఇటు తిరుగు'

"అబ్బ! పడుకుందుగూ, మాట్లాడక." అంది దుప్పటి కొళ్ళక్రిందినుండి తలక్రింది వరకూ లాక్కొని కప్పుకొంటూ.

'అదికాదే. బుద్ధుకంట్రోలు...అంటే..' చెప్పడానికి తడబడ్డాడు, గోపాలం.

'వచ్చిందన్నమాట! ఇప్పుడున్న పన్నీ చాలకనేనా ఏమిటి యీకంట్రోలు పెడుతున్నారు?' ముసుగులోంచే కచ్చింది ఎదురుచూడని సమాధానం.

'అబ్బే! అదికాదు. ఇది గవర్న్‌మెంటు పెట్టుతోన్నది కాదు. ఎవరికి వాళ్లు పెట్టుకోవలసిన కంట్రోలు'

'అంటే?' అంది కొంతం ముసుగు కొద్దిగా తొలగించి.

'అలా అడుగు చెప్తా. చూడు...ఇప్పుడు దేశంలోవున్న ప్రతీవ్యక్తికీ కడుపునిండా తిండిలేదు. వంటినిండా బట్టలేదు. ఎందువల్లనంటావు?'

'ఈ స్పీనులూ, కరువులూ, కాటకాలూ ఎక్కువై పోతున్నాయి.'

'నువ్వు చెప్పింది, కొంతమట్టుకు నిజమే. అంతేకాకుండా, ముఖ్యమయిన కారణం మేమిటంటే దేశంలో జనాభా పెరిగిపోతూంది. వాళ్ళకు కావలసిన తిండీ, గుడ్డా ప్రభుత్వం సరఫరాచెయ్యలేకుండా వుంది.'

'బావుందండీ! అన్నీ మీరే చెప్తారే. కంట్రోలు పెట్టడంవల్లే కదా, తిండీగుడ్డా చాలకుండావున్నాయి. ఇంకా యీ బుద్ధు కంట్రోలు కూడా ఎందుకూ, జనం తగ్గిపోవడానికా?'

'అది కాదు. కంట్రోలువల్ల తిండీ గుడ్డా చాలకపోవడంకాదు. తిండీ, గుడ్డా చాలకపోవడంవల్ల కంట్రోలు పెట్టవలసి వచ్చింది. దానిమాటకేంగాని, బుద్ధుకంట్రోలంటే పిల్లలు పుట్టకుండా చేసుకోవడమన్నమాట!'

'సరి సరి మీ కేదో చిన్నెక్కినట్లుంది. అయినా గవర్న్‌మెంటు యిష్టమైతేనే పిల్లలుపుట్టి, లేకపోతే మానేస్తారేమిటి? ఇదేం మిల్లుగుడ్డలకి కంట్రోలు పెట్టడం కాదండోయ్! ఇందుకేనా నిత్యోపలాంటి నా నిద్రంతా పాడుచేశారు? మాట్లాడకుండా పడుకోండి.'

'నన్ను చెప్పనియ్యకుండా నువ్వడ్డు ప్రశ్నే వేస్తే ఎలాగ? దీనికీ గవర్న్‌మెంటుకూ ఏమీ సంబంధంలేదు. ఇది ఎవరిమట్టుకు వాళ్లు అవలంబించవిధానం మాత్రమే. దేశంలో జనాభా తిగ్గితే ఉత్పత్తి అయేసరుకు మనకు సరిపోతుంది. ఒక కుటుంబానికి సంబంధించినంతవరకూ మాట్లాడితే, యజమాని ఆర్జన అతని కుటుంబంలో ఎంత తక్కువమంది వ్యక్తులుంటే అంత సుఖంగా జీవించడానికి సరిపోతుందనుకో. అంటే పుట్టినవాళ్లయినా సుఖంగా బ్రతికేవచ్చు. గర్భనిరోధాన్ని అవలంబించడానికిచాలాపద్ధతులున్నాయి. అందులో ఏవిధానం అవలంబించడం మంచిదీ, అని? అవన్నీ నీకు చెప్తాను. ఏది మంచి పద్ధతో ఆలోచించినువ్వే చెప్పు.'

'అర్ధరాత్రివేళ యిదేం గోల బాబూ! ఎందుకండీ యిప్పుడీ గొడవంతా?'

'అది కాదే! మనం కూడా ఏకో పద్ధతి ఆలోచించి అవలంబిద్దామని.'

'సరిపోయింది!'

'ఏం?'

'నాకు మూడో సెల.' రెండోవైపు ముఖంత్రిప్పి దుప్పటి మీదికి లాక్కేసుకుంది, కొంతం.

గోపాలరావు ఎదురుగా గజందూరంలో పిడుగుపడ్డంత గాభరాపడ్డాడు. ఇప్పటికున్న నలుగురితోనే సతమతమవుతూంటే, యింకా అయిదోపిల్లకూడానుట! అతనికి భార్యను అమాంతంగా నమిలి మింగేద్దామన్నంతకోపం వచ్చింది. నిజానికి తనే తనభార్య నమిలి మింగెయ్యాలన్న విషయం జ్ఞాపకంవచ్చి కోపం చల్లార్చుకున్నాడు. తను చేయబోయే ప్రయత్నం తనకు తెలియకుండా ముందే విఫలమయినందుకు చాలా బాధపడ్డాడు.

తెల్లవారింది. గోపాలం లేచి మామూలుగా తన పనులన్నీ చేసుకుని దుకాణానికి వెళ్లిపోయాడు. సాయంత్రంవరకూ పని చేసుకుని, ఆరుగంటలకి అలా పార్కులోకి వెళ్లి కూర్చున్నాడు. తన లోని యేవో ఊహా మేఘాలకి రూపాల్ని కల్పిస్తూ. అల్లంత దూరంలో ఎవరో యువకుడు, ఉపన్యాసం యిస్తున్నాడు. కొంతసేపటికి గోపాలానికి ఉపన్యాసం వినాలని బుద్ధి పుట్టి కొద్ది దగ్గరగా వెళ్లి కూర్చున్నాడు. ప్రక్కనున్న వాణ్ణి తట్టి పిలిచి, 'ఎవరండీ?' అనడిగేడు, వేదికపైనున్న ఉపన్యాసకుణ్ణి చూపిస్తూ.

'ఆయనాండీ! ఆయన యీ నియోజకవర్గంనుండి కాసనసభకు పోటీచేస్తున్నాడు.' అని చెప్పి, 'ఇదంతా పిల్లగోవలెండి. పిల్ల గోవ.' అన్నాడు రహస్యంగా, చెవిలో.

ఉపన్యాసం మామూలుగా సాగిపోతోంది.

".....క్రిందటి దశాబ్దంలో హిందూదేశంయొక్క జనాభా నూటికి పదిహేను వంతులచొప్పున పెరిగింది. అంటే రమారమీ రుప్పయి అయిదులక్షలమంది ఎక్కువయారన్నమాట! ఇది చాలా పెద్ద పెరుగుదల. దేశంలో జనాభా పెరిగిందంటే ఏమిటి? దుఃఖమూ, దారిద్ర్యమూ, వ్యాధులూ, చావులూ ఎక్కువ కావడానికి అవకాశం కలిగిందన్నమాట! ప్రత్యేకంగా మనదేశంసంగతి చూడండి గర్వ్యమయిన దారిద్ర్యంతో విశేషప్రజానీకం బాధపడుతున్నారంటే దానికి జనాభాలోని పెరుగుదలే కారణమని మీరు సులువుగా గ్రహించగలరు. ప్రపంచంలోని దేశాలన్నిటికంటే ప్రతి విషయంలోనూ హిందూదేశం వెనకపడివుండంటే అందుకు భరతమాత కన్నబిడ్డలను దూషించాలి. ఎందుకని అడిగండి. మనం పిల్లల్ని లెక్కలేకుండా కని దేశంమీద విడిచి

(46-వ పేజీ చూడండి)

నిజమైన స్విస్ వాచీలు

ఒక్కొక్కటి 10 సంవత్సరాల గ్యారంటీ.

No. 81 Size 10½

ఈ జాయిష్ట్ క్రోం రు 10 సుపీరియర్ రు 15
.. పెండర్ సెకండ్ రు 20 రోల్డ్‌గోల్డ్ రు 22
15 జూవెలర్ ఫుల్ రు 60 రోల్డ్‌గోల్డ్ రు 70



No. 83 Size 6½

జాయిష్ట్ క్రోం రు 18 రోల్డ్‌గోల్డ్ రు 25
15 జూ॥ రోల్డ్‌గోల్డ్ రు 45 సుపీరియర్ రు 48



No 82 Size 6½

ఈ జాయిష్ట్ క్రోం రు 22 రోల్డ్‌గోల్డ్ రు 25
ఈ .. క్రోం రు 40 రోల్డ్‌గోల్డ్ రు 48
లేడీస్ వాచెస్ రు 12 సుపీరియర్ రు 16



51 మోడల్ గోల్డ్‌కాపర్ రు 6 సుపీరియర్ రు 9
పోస్టేజ్ ప్యాకింగ్ రు 1/- అదనం.

MODELPENSUPPLIERS
Post Box 6772, Calcutta-7

కర్తవ్యం

(ర-వ పేజీ తరువాయి)

పెట్టడంతప్పితే వారి భావిసౌఖ్యాన్ని గురించి ఆలోచించడం కాని, జాగ్రత్తపడుం కాని యింకా నేర్చుకోలేదు. ఇప్పటికే దేశంలో జనాభాసమస్య చాలా విషమించింది. ప్రజలంతా తిండికే గుడ్డెడు మొహం వాచిపోతున్నారు. దీన్ని పరిష్కరించాలంటే, ప్రతి భర్తా, ప్రతి భార్యా ప్రయత్నించి తీరాలి. ఇది సులువుగా భేదింపబడే సమస్య కాదని నాకు తెలుసు. అయితే యీ విషయంలో ప్రభుత్వం కూడా కొంత సహాయం చేస్తుంది. అటువంటి ప్రభుత్వాన్ని పెలకొల్పడం మీ భాగ్యత.

"ఇంకో విషయం గుర్తుంచుకోవాలి. జనాభా పెరుగుదలను అరికట్టడంకంటె హిందూదేశంలోని ప్రజలను ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధులుగా, న్యాయశీలురుగా, ధైర్యవంతులుగా తయారుచెయ్యడమనేది ముఖ్యవిషయం. హిందూదేశం రోగగ్రస్తులూ, దారిద్ర్యపీడితులూ, ఊపే ఋణాస్వభావులూ అయిన అమాయకులతో నిండివుంది. వీరందరిలోనూ చైతన్యాన్ని రేకెత్తించి వారిని ప్రగతిమార్గాన్ని పట్టించడం ముఖ్యం.

"అయితే దేశ సౌభాగ్యానికి జనాభా తగ్గింపు సర్వోత్తమనివారిణిలాగా పనిచేస్తుందంటేమాత్రం నే నంగీకరించను. జనాభాసమస్యను పరిష్కరించడం దేశ పునర్నిర్మాణంలో ఒక ముఖ్యభాగం మాత్రం కాగలదు. ఇదైనా ప్రజల్లో పూర్తి చైతన్యం కలుగుతేనే కాని పాధలీ మయే విషయం కాదు. అటువంటి చైతన్యాన్ని ప్రజల్లో కల్గించడానికే మేము పూనుకుంటాము. అందుకని మీవోట్లు కూకిచ్చి మాకా అవకాశాన్ని కల్పించమని కోరుతున్నాను.

"మనదేశంలో జరిగే ఉత్పత్తి - ఉదాహరణకి తిండిగి ంజలు తీసుకుందాం - ప్రజలకు చాలినంతగా లేవు. జాతీయ ఆదాయంకూడా ప్రతిదేశంకంటే, హిందూదేశంలోనే తక్కువ. మన దేశంలోని ప్రజలు దైనిందినావసరాలకు కూడా చాలీచాలని స్థితిలో జీవిస్తున్నారని ప్రతివారికీ తెలుసు. దీనికోసరకు ఉత్పత్తి అయేదెంతో, ఖర్చయేదెంతో లెక్కలువేసి తేల్చుకోవలసిన పనిలేదు. ప్రజలు లేమిలో జీవిస్తున్నారన్న విషయం అందరికీ తెలిసినదే— కళ్ళకు కనబడుతున్నదే.

"ఒక పైపునుండి జనాభాతగ్గుదలకు కృషి చేస్తూన్నాం, జాతీయ ఆదాయాన్నికూడా మనకు సరిపోయేటట్లుగా వృద్ధిచేసుకోవాలి. అంగుకు తగిన సాధనాలను పెంపొందించుకోవాలి. ఈ పనిచేయడానికి తగిన వారి సెన్నుకొని అధికారంవారిచేతుల్లో పెట్టాలి. అంతేకాని దేశం ఏమయిపోతూందో, తెలుసుకోకుండా పిల్లల్ను కనడంలో మాత్రం శ్రద్ధవహించకుండా జనాభాను పెంచుతూవుంటే దేశంలో ప్రతి వస్తువుకూ కొరత పొచ్చుతూనే వుంటుంది.

"జనాభాసమస్య కొంతమంది అనుకుంటూన్నంత సులువుగా పరిష్కరింపబడేది కాదు. కాని యీ సమస్యను పరిష్కరించడం మాత్రం దేశానికి చాలా అవసరం. దేశంలో కనుచూపు దారిద్ర్యమూ లేకుండా పెయ్యాలంటే, అది ప్రభుత్వం తల్చుకుంటే జరిగేపనికాని ఎవడో ఒకడు తల్చుకుంటే జరిగేపనికాదు. కనుక యీ విషయాన్ని సమగ్రంగా జాగ్రత్తగా ప్రతి వొక్కవ్యక్తీ పరిశీలించి యీ విషయంలో ఎవరు మీకు నిజమయిన సహాయం చేయగలరని నమ్ముతారో వారికి మాత్రమే మీ వోటు నిమ్మనికోరుతున్నాను."

ఉపన్యాసం అంతే అయినతరువాత అతను ప్రజలకు మేలుచేసే ఉద్దేశ్యంతో శాసనసభా సభ్యత్వానికి ఆ నియోజకవర్గం నుండి పోటీచేస్తూన్నట్లూ ఫలానా గుర్తుల పెట్టెలో వోటువేస్తే తనకు చేరుతుందనీ చమత్కారంగా పెప్పి సభ చాలించి, వేదిక దిగిపోయాడు.

ఇంతవరకూ విన్న గోపాలానికి పెత్తి మీదికొండెము క్రిందికి దింపినట్లు అయింది. నిజంగా అటువంటి ప్రభుత్వమే వస్తే తన లాంటి వాళ్లు ఎంతమంది సుఖిస్తారో! గోపాలానికి తన జీవితసమస్యలు పరిష్కరింపబడే మార్గం దొరికింది. ఎన్నికల్లో తనవోటును ఎవరికి యివ్వాలో అక్కడే నిశ్చయించుకొని హేలికపడ్డ మనస్సుతో యింటిదారి పట్టేడు. ★

ONCE AGAIN AT LESS THAN Half Price..

FOR 15 DAYS ONLY.

WRIST WATCHES MADE IN FAMOUS SWISS... FACTORIES. EACH...GTD. 5 YRS.



GERMAN POCKET WATCH... 24/- 11/-
" SUPERIOR QUALITY.... 28/- 13/-
ENGLISH ALARM TIME PIECE 26/- 19/-



No.535. SIZE 6½"
5 JEWELS ROLLED GOLD 70/- 34/-
15 JEWELS " GOLD 96/- 45/-
15 " R.GOLD 20 MICRONS 100/- 48/-



NO-536, SIZE 10½"
12 SIZE CHROME CASE 38/- 18/-
5 JEWELS CHROME " 54/- 28/-
15 JEWELS ROLLED GOLD 98/- 48/-
15 J. " " 20 MICRONS 110/- 52/-



NO.537. MIRAJ SHAPE SIZE 6½"
5 JEWELS CHROME CASE 45/- 22/-
5 " ROLLED GOLD " 52/- 25/-
POSTAGE FREE ON ORDER FOR 2

H. DAVID & CO.
POST BOX NO 11424 (CALCUTTA.

శ్రీగరిమెళ్లనారాయణమూర్తిగారి అద్భుతీయ

నవరత్నతైలము

నవరత్నతైలము కేశవర్ధనకు, మస్తిష్కపోషణకు మరియొకటి లేదనియే చెప్పవచ్చును.

ధర రూ 11 కు 100. 240 మోతాదులు

స్త్రీలకులకు, పురుషులకు అత్యద్భుతప్రభావము.

ఐదుసంవత్సరాలు కాపాడి రక్షించు వేసి, శరీరమునకు, నుండెకు, నరములకు, పుష్టి - బలము చేకూర్చును. వృద్ధ, బాల్యావస్థలు కేశవాతము మొ॥ ఎట్టి దీర్ఘవ్యాధులనైనను శీఘ్రముగా ఉపశమింపజేయు. పాత్రము మంచిలో గుణము చూపును. క్యాటలాగు ఉచితము.

నవరత్నవిలాసాలయం లక్ష్మీ శివరామయ్యర్ధ ఫార్మసీ.
పి.మంగళం పేటనెల్లూరు